# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people





హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.


బుధవారం 22, జూలై 2026 | సంపుటి : 03 | సంచిక : 153 | పేజీలు : 05 | వెల ₹5


## స్వర్ణ వ్యాపారులకు షాక్

- ఆభరణాల దుకాణాల్లో బీఐఎస్ సోదాలు
- హాల్‌మార్క్ లేని 7.8 కిలోల బంగారం సీజ్

2



# ఎల్‌నినో భయం వద్దు

### వర్షాభావాన్ని సమర్థంగా ఎదుర్కొంటాం

### మంత్రులు పొంగులేటి, పొన్నం

2

- పక్కాగా కంటింజెన్సీ ప్లాన్..
- ముమ్మరంగా తాగునీటి సరఫరా పర్యవేక్షణ
- రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు వేయాలి
- ప్రజాప్రతినిధుల సూచనలు
- ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర సమీక్షా సమావేశం

**అక్షరదర్బార్, హనుమకొండ**

రాష్ట్రంలో ఎల్‌నీనో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున, వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్షాభావ పరిస్థితులు, కంటింజెన్సీ ప్రణాళికల అమలుపై మంత్రులు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, పలువురు ఎమ్మెల్యేలు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.






# పకడ్బందీ చర్యలు చేపట్టాలి

2

- రోడ్డు ప్రమాదాల నివారణకు రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్
- ప్రతి నెలా జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశాలు నిర్వహించాలి
- బ్లాక్ స్పాట్లను గుర్తించి రక్షణ చర్యలు, ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు
- కలెక్టర్లు, సీపీలతో వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్

## విద్యార్థినుల భద్రతకే ప్రాధాన్యం

- వేధింపులు ఉంటే 'షీ టీం'ను సంప్రదించండి
- కాటారం మోడల్ స్కూల్‌లో 'షీ టీం' అవగాహన సదస్సు



## ఎస్సై మహేందర్ సస్పెన్షన్

- అవినీతి ఆరోపణలతో వేటు
- నెక్కొండ మండల కేంద్రంలో ప్రజల సంబరాలు
- సీపీ చిత్రపటానికి క్షీరాభిషేకం

3





- ఎస్ఐఆర్‌లో పరకాలకు తొలి స్థానమే లక్ష్యం
- 24లోగా 100% పూర్తి చేయాలి..
- కార్యకర్తలకు ఎమ్మెల్యే రేవూరి అభినందనలు

## ఎస్ఐఆర్‌లో రాష్ట్రంలో నాలుగోవ స్థానం

అక్షరదర్బార్,పరకాల: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఈ నెల 24లోగా వంద శాతం పూర్తి చేసి రాష్ట్రంలో పరకాల నియోజకవర్గాన్ని తొలి స్థానంలో నిలపాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జిలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో పరకాల రాష్ట్రవ్యాప్తంగా నాలుగో స్థానంలో నిలవడం అభినందనీయమని పేర్కొంటూ, కృషి చేసిన బీఎల్ఏలు, కార్యకర్తలను అభినందించారు. ప్రతి బూత్‌లో ఓటరు వెరిఫికేషన్ పారదర్శకంగా నిర్వహించి, అవకతవకలకు తావులేకుండా పనిచేయాలని సూచించారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.


–వివరాలు3లో..

# ఎల్‌నినో భయం వద్దు

- వర్షా భావాన్ని సమర్థంగా ఎదుర్కొంటాం
- మంత్రులు పొంగులేటి, పొన్నం
- పక్కాగా కంటింజెన్సీ ప్లాన్..
- ముమ్మరంగా తాగునీటి సరఫరా పర్యవేక్షణ
- రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు వేయాలి
- ప్రజాప్రతినిధుల సూచనలు
- ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర సమీక్షా సమావేశం




**అక్షరదర్బార్, హనుమకొండ**

రాష్ట్రంలో ఎల్‌నీనో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున, వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్షాభావ పరిస్థితులు, కంటింజెన్సీ ప్రణాళికల అమలుపై మంత్రులు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, పలువురు ఎమ్మెల్యేలు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు. అధికారులకు మంత్రులు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాభావ పరిస్థితులపై ప్రతి జిల్లాకు ప్రత్యేక అధికారులను నియమించామని, ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యతలను సీనియర్ ఐఏఎస్ అధికారి దేవసేనకు అప్పగించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. తాగునీరు, భూగర్భ జలాలు, పంటలపై నివేదిక సిద్ధం చేసి కేంద్రానికి పంపి సహాయం కోరనున్నట్లు వెల్లడించారు. దేవాదుల మోటార్లు ప్రతిరోజూ పూర్తిస్థాయిలో పనిచేయాలని, లోపాలు తలెత్తితే 24 గంటల్లో మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. జులై 27 వరకు వర్షాభావ పరిస్థితులు ఉండే అవకాశం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ చెబుతూ, పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### ప్రజాప్రతినిధుల సూచనలు..

సమీక్ష సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయి సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టులోని 10 మోటార్లను 100 రోజుల పాటు నిరంతరాయంగా నడిపించాలని, ఆరుతడి పంటల విత్తనాలను సబ్సిడీపై అందించాలని కోరారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య మాట్లాడుతూ నగరంలో పైప్‌లైన్ లీకేజీల వల్ల తాగునీటి సమస్యలు వస్తున్నాయని తెలపగా.. తక్షణమే మరమ్మతులు చేపట్టి మంచినీటి కొరత రాకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి పొంగులేటి ఆదేశించారు. ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ ఆరుతడి పంటలపై ప్రతి 10 రోజులకు ఒకసారి రైతులతో సమావేశం ఏర్పాటు చేయాలని, అమృత్, మిషన్ భగీరథ పనులను వేగవంతం చేయాలని కోరారు. ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, రేవూరి ప్రకాశ్ రెడ్డి, డా భూక్య మురళినాయక్ మాట్లాడుతూ విలీన గ్రామాలు, వర్ధన్నపేట, మహబూబాబాద్‌లలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని, యూరియా సరఫరా సక్రమంగా జరిగేలా పర్యవేక్షించాలని, డ్రిప్ ఇరిగేషన్, 'లెమన్ గ్రాస్' వంటి లాభదాయక పంటలను ప్రోత్సహించాలని కోరారు.

### కలెక్టర్లు ఏమన్నారంటే..

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ ఎల్‌నీనో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని మండలాలు, గ్రామాల వారీగా వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణ ప్రణాళికకు అనుగుణంగా కంది, పప్పుధాన్యాలు, కూరగాయల సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఆయిల్‌పామ్ సాగులో నిర్దేశిత లక్ష్యాన్ని సాధించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ ఎల్‌నీనో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు నష్టపోకుండా ఉండేందుకు పంట మార్పిడి విధానం, ఆరుతడి పంటల సాగుపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ములుగు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, దేవాదుల ఎత్తిపోతల పథకంపై జిల్లా స్థాయిలో సమగ్రంగా సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు.

# పకడ్బందీ చర్యలు చేపట్టాలి

- రోడ్డు ప్రమాదాల నివారణకు రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్
- ప్రతి నెలా జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశాలు నిర్వహించాలి
- బ్లాక్ స్పాట్లను గుర్తించి రక్షణ చర్యలు, ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు
- కలెక్టర్లు, సీపీలతో వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్




అక్షరదర్బార్, హనుమకొండ: రాష్ట్రంలోని రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్ ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి అదనపు కార్యదర్శి డాక్టర్ ఇలంబర్తి, శాంతిభద్రతల అధికారులు, రవాణా, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారుల శాఖల ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్, రవాణా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుండి వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### అధికారులకు ముఖ్య కార్యదర్శి దిశానిర్దేశం

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ రహదారులపై ప్రమాదాలను అరికట్టేందుకు ముమ్మర చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతినెలా జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే 'బ్లాక్ స్పాట్'లను తక్షణమే గుర్తించి, అక్కడ అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. దీనికోసం ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను కాపాడేందుకు ఆయా ప్రాంతాల్లో అంబులెన్సులను నిరంతరం అందుబాటులో ఉంచాలని, బాధితులను సమీప ఆసుపత్రులకు తరలించి తక్షణ వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా పోలీసులు, రవాణా శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు రహదారి భద్రతపై నిరంతరం అవగాహన కల్పించాలని ఆదేశించారు.

### ఉమ్మడి జిల్లా అధికారుల ప్రత్యేక సమావేశం

వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు ఉమ్మడి జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సమావేశంలో నేషనల్ హైవేస్ అథారిటీ రీజియన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ భరద్వాజ్, ఎన్ హెచ్ ఈఈ కిరణ్ కుమార్, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, ఆర్ అండ్ బీ ఈఈ దేవిక చౌహాన్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సురేష్ రెడ్డి, డీటీఓ జనార్దన్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ చేరాలు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# స్వర్ణ వ్యాపారులకు షాక్

- ఆభరణాల దుకాణాల్లో బీఐఎస్ సోదాలు
- హాల్‌మార్క్ లేని 7.8 కిలోల బంగారం సీజ్

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్‌లోని ఓ ప్రముఖ ఆభరణాల దుకాణంపై భారతీయ ప్రమాణాల బ్యూరో (బీఐఎస్) హైదరాబాద్ శాఖ అధికారులు మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. బీఐఎస్ చట్టం-2016, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న తప్పనిసరి హాల్‌మార్కింగ్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఈ సోదాలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

బీఐఎస్ హైదరాబాద్ శాఖ డైరెక్టర్, శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ ఆదేశాల మేరకు, డిప్యూటీ డైరెక్టర్లు కే కవిన్, విజయరాజ్ బర్బర్ లతో కూడిన బృందం ఈ తనిఖీలు నిర్వహించింది. తనిఖీల్లో భాగంగా తప్పనిసరి బీఐఎస్ హాల్‌మార్క్ లేకుండా అమ్మకానికి ఉంచిన నెక్లెస్ సెట్లు, ఉంగరాలు, గొలుసులు, చెవి దిద్దులు వంటి దాదాపు 7.875 కిలోల బంగారు ఆభరణాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన ఈ ఆభరణాల విలువ సుమారు రూ.10 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. నిబంధనలు ఉల్లంఘించిన సదరు సంస్థపై చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు.

### హెచ్‌యూఐడీ ఉంటేనే కొనుగోలు చేయండి

ఈ సందర్భంగా బీఐఎస్ హైదరాబాద్ డైరెక్టర్ పీవీ శ్రీకాంత్ మాట్లాడుతూ, వరంగల్, హనుమకొండ సహా తెలంగాణలోని 13 జిల్లాల్లో హాల్‌మార్కింగ్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఆయా జిల్లాల్లోని స్వర్ణాభరణాల వ్యాపారులు తప్పనిసరిగా ఆరు అంకెల హెచ్‌యూఐడీతో కూడిన బీఐఎస్ హాల్‌మార్క్ ఉన్న బంగారాన్ని మాత్రమే విక్రయించాలని హెచ్చరించారు. అసలైన బీఐఎస్ హాల్‌మార్క్ ఆభరణాలపై బీఐఎస్ లోగో, స్వచ్ఛత గుర్తు, ఆరు అంకెల హెచ్‌యూఐడీ నంబర్ ఉంటాయని తెలిపారు.

### యాప్ ద్వారా సరిచూసుకోండి

కొనుగోలుదారులు 'బీఐఎస్ కేర్' మొబైల్ యాప్‌లో హెచ్‌యూఐడీ నంబర్‌ను నమోదు చేసి ఆభరణం అసలుదనాన్ని తనిఖీ చేసుకోవచ్చని, తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని కోరారు. హాల్‌మార్క్ దుర్వినియోగం లేదా హెచ్‌యూఐడీ లేని ఆభరణాల విక్రయాలు ఎక్కడైనా గమనిస్తే 'బీఐఎస్ కేర్' యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, మరిన్ని వివరాలకు www.bis.gov.in లేదా e-BIS (manakonline.in) వెబ్‌సైట్లను సందర్శించవచ్చని ఆయన తెలిపారు.

# బుక్‌లెట్ ఆవిష్కరణ

## రైతులకు సబ్సిడీ విత్తనాల పంపిణీ

అక్షరదర్బార్, హనుమకొండ: 2026 వానాకాల పంట సీజన్‌కు సంబంధించి వ్యవసాయ శాఖ రూపొందించిన 'ఎల్‌నీనో కంటింజెన్సీ ప్లాన్-2026' బుక్‌లెట్‌తో పాటు పంటల క్యాలెండర్లను రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, ప్రజాప్రతినిధులు మంగళవారం సంయుక్తంగా ఆవిష్కరించారు. అనంతరం వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లేలా ప్రోత్సహించేందుకు, సబ్సిడీపై అందుబాటులోకి తీసుకువచ్చిన కంది, పెసర విత్తనాల ప్యాకెట్లను హనుమకొండ జిల్లా హసన్‌పర్తి, ఎల్కతుర్తి, దామెర, భీమదేవరపల్లి మండలాలకు చెందిన రైతులకు మంత్రుల చేతుల మీదుగా వ్యవసాయ శాఖ అధికారులు పంపిణీ చేశారు. రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టి నష్టాలను తగ్గించుకోవాలని ఈ సందర్భంగా మంత్రులు సూచించారు.





## ఘనంగా నాయిని జన్మదిన వేడుకలు

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కడియం శ్రీహరి, గండ్ర సత్యనారాయణరావు, డాక్టర్ రామచంద్ర నాయక్, డాక్టర్ మురళి నాయక్, కేఆర్ నాగరాజు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్వర్ణ

అక్షరదర్బార్, హనుమకొండ: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఢిల్లీలోని ఆయన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గేకి దీర్ఘాయుష్షు, సంపూర్ణ ఆరోగ్యం, ఆనందం కలగాలని ఆకాంక్షిస్తూ, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ దేశ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని అభిలషించారు.



## వర్షా భావంలో ప్రత్యామ్నాయ పంటలే మేలు

- నేటి నుంచి గ్రామాల్లో రైతులకు అవగాహన సదస్సులు
- ఏఈఓలు, ఏఓలకు ఏడి అవినాష్ వర్మ ఆదేశం

అక్షరదర్బార్, పరకాల: ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలైన మొక్కజొన్న, అపరాలు, బొబ్బెర తదితర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని వ్యవసాయ సహాయ సంచాలకులు అవినాష్ వర్మ సూచించారు. పరకాల రైతు వేదికలో ఏఈఓలు, ఏఓలతో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. రేపటి నుంచి డివిజన్ పరిధిలోని ప్రతి గ్రామంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన సదస్సులు నిర్వహించి, క్షేత్రస్థాయిలో మార్గనిర్దేశం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో పరకాల డివిజన్‌కు చెందిన 18 మంది వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సై మహేందర్ సస్పెన్షన్

- అవినీతి ఆరోపణలతో వేటు
- నెక్కొండ మండల కేంద్రంలో ప్రజల సంబరాలు
- సీపీ చిత్రపటానికి క్షీరాభిషేకం



అక్షరదర్బార్, నెక్కొండ: వరంగల్ జిల్లా నెక్కొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ మహేందర్‌ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతా రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్ఐ సస్పెన్షన్ వార్త వెలువడటంతో నెక్కొండ మండల కేంద్రంలో ప్రజలు స్వీట్లు పంచుకొని, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ సీపీ శ్వేతారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

### విచారణలో ఆరోపణలు నిజమని తేలడంతో వేటు

ఎస్ఐ మహేందర్‌పై గత కొంతకాలంగా అనేక అవినీతి ఆరోపణలు వస్తుండటంతో పోలీస్ ఉన్నతాధికారులు శాఖాపరమైన విచారణ చేపట్టారు. ఈ విచారణలో ఆరోపణలకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు లభించడంతో సీపీ శ్వేతారెడ్డి ఆయనపై సస్పెన్షన్ వేటు వేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

### ప్రజల అసంతృప్తికి కారణాలు

ఈ సందర్భంగా మండల ప్రజలు మాట్లాడుతూ... ఎస్ఐ మహేందర్ తన విధుల నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించలేదని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా పనిచేస్తూ, అమాయకులపై అక్రమంగా రౌడీషీట్లు నమోదు చేసి తీవ్ర మానసిక ఇబ్బందులకు గురిచేసేవారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఐ తీరుపై నియోజకవర్గ ప్రజల్లో, బాధితుల్లో తీవ్ర స్థాయిలో నిరసన, అసంతృప్తి వ్యక్తమైందని పేర్కొన్నారు.

### పోలీస్ కమిషనర్‌కు కృతజ్ఞతలు

చట్టం ముందు అందరూ సమానులేననే రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ, అవినీతిపై కఠినంగా వ్యవహరించి ఎస్ఐను సస్పెండ్ చేసిన వరంగల్ సీపీ శ్వేతా రెడ్డికి నెక్కొండ మండల ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై అయినా నెక్కొండ పోలీస్ స్టేషన్‌లో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా, పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించి ప్రతి పౌరుడికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

# విద్యార్థినుల భద్రతకే ప్రాధాన్యం

- వేధింపులు ఉంటే 'షీ టీం'ను సంప్రదించండి
- కాటారం మోడల్ స్కూల్‌లో 'షీ టీం' అవగాహన సదస్సు



అక్షరదర్బార్, కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు కాటారం మండలంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థినులకు మంగళవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు రక్షణ, వ్యక్తిగత భద్రతపై విలువైన సూచనలు అందించారు.

### గుడ్ టచ్ - బ్యాడ్ టచ్‌పై స్పష్టత

ఈ సందర్భంగా షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్ మాట్లాడుతూ... విద్యార్థినులు గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ లపై అవగాహన కలిగి ఉండాలని, మహిళలపై జరిగే వేధింపులు, స్ట్రీట్ హరాస్మెంట్ ఎదురైనప్పుడు ధైర్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియా వినియోగంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్‌కు స్పందించవద్దని హెచ్చరించారు. అలాగే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో వ్యక్తిగత వివరాలను పంచుకోవద్దని సూచించారు.

### లక్ష్యంపై దృష్టి సారించాలి

విద్యార్థినులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, చదువుపై పూర్తి దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. రాత్రింబవళ్లు శ్రమిస్తున్న తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పాఠశాల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా, మహిళలు లేదా విద్యార్థినులపై ఎలాంటి వేధింపులు జరిగినా భయపడకుండా వెంటనే షీ టీంను సంప్రదించాలని తెలిపారు.

# ఎస్ఐఆర్‌లో రాష్ట్రంలో నాలుగోవ స్థానం

- ఎస్ఐఆర్‌లో పరకాలకు తొలి స్థానమే లక్ష్యం
- 24లోగా 100% పూర్తి చేయాలి..
- కార్యకర్తలకు ఎమ్మెల్యే రేవూరి అభినందనలు



అక్షరదర్బార్,పరకాల: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఈ నెల 24లోగా వంద శాతం పూర్తి చేసి రాష్ట్రంలో పరకాల నియోజకవర్గాన్ని తొలి స్థానంలో నిలపాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జిలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో పరకాల రాష్ట్రవ్యాప్తంగా నాలుగో స్థానంలో నిలవడం అభినందనీయమని పేర్కొంటూ, కృషి చేసిన బీఎల్ఏలు, కార్యకర్తలను అభినందించారు. ప్రతి బూత్‌లో ఓటరు వెరిఫికేషన్ పారదర్శకంగా నిర్వహించి, అవకతవకలకు తావులేకుండా పనిచేయాలని సూచించారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, పార్లమెంట్ అబ్జర్వర్ నాసిర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాం రెడ్డి, ఎండీ అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కంప్యూటర్ విద్యపై అవగాహన పెంచుకోవాలి

### మండల విద్యాధికారి రఘుపతి



అక్షర దర్బార్ చిట్యాల : విద్యార్థులు కంప్యూటర్ విద్యపై అవగాహన పెంచుకోవాలని ముందు ముందు కంప్యూటర్ నాలెడ్జ్ తప్పనిసరి అవసరమవుతుందని చిట్యాల మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి అన్నారు మంగళవారం చిట్యాల మండలంలోని నైన్పాక గ్రామ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కంప్యూటర్ విద్య మూలంగా కలిగే ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్క భాస్కర్ హైస్కూల్ ఇంచార్జీ హెచ్ఎం సుధాకర్. పిఎస్ హెచ్ఎం పాముకుంట్ల తిరుపతయ్య ఉపాధ్యాయులు సదానందం శ్యామ్ సుందర్ ఇక్రమ్ ,గవాస్కర్, హాసీనా , సి అర్ పి తిరుపతి తదితరులు పాల్గొన్నారు